నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

గురువారం 23 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 23, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12

ఉప ఎన్నిక హామీలన్నీ నెరవేర్చినం

మరోసారి గెలిపిస్తే.. ఇంకింత అభివృద్ధి చేస్తాం..

రాజగోపాల్ రెడ్డి పచ్చి రాజకీయ అవకాశవాది

డబ్బు మదంతో అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నడు

మునుగోడు ప్రజలకు ఆయన చేసిందేమీలేదు

చౌటుప్పల్‌లో డిగ్రీ కాలేజీ, మునుగోడులో 30పడకల ఆస్పత్రి, మున్సిపాలిటీ ఏర్పాటు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్

చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ రోడ్ షో

12 లో..



చౌటుప్పల్ రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పక్కన ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# మునుగోడులో మనమే గెలుస్తున్నం..

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు పక్కా..

## నియోజకవర్గ దత్తత కొనసాగుతుంది

'మునుగోడులో బీఆర్ఎస్‌దే విజయం. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిసెంబర్ 3న గెలుస్తున్నరు. నేను తీసుకున్న నియోజకవర్గ దత్తత కొనసాగుతుంది. చేయాల్సింది ఇంకా ఉంది. అభివృద్ధికి ఏది కావాలన్నా చేస్తా' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోకు ఆయన హాజరై ప్రసంగించారు. ఉప ఎన్నికలో హామీ ఇచ్చిన విధంగా చండూరును రెవెన్యూ డివిజన్ చేశామని, చౌటుప్పల్‌లో వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశామని, మర్రిగూడలో ఆస్పత్రిని ప్రారంభించామని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఉప ఎన్నిక తర్వాత పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి.. అభివృద్ధి చేశామని వివరించారు. ఏడాది కింద రాజగోపాల్ రెడ్డి ఎందుకు రాజీనామా చేశారో..? ఎందుకు బీజేపీలో చేరారో..? మళ్లీ ఎందుకు కాంగ్రెస్‌లో చేరారో..? అంతుచిక్కడం లేదన్నారు. రాజగోపాల్ రెడ్డి పచ్చి రాజకీయ అవకాశవాది అని, డబ్బు మదంతో, అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నాలుగేండ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి, మునుగోడు ప్రజలకు ఆయన చేసిందేమీలేదని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ధరణి వద్దు, రైతు బంధు వద్దు అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. రోడ్ షోకు పెద్ద సంఖ్యలో హాజరైన బీఆర్ఎస్ శ్రేణులతో చౌటుప్పల్ గులాబీమయమైంది.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)/చౌటుప్పల్*



చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

## నేడు దేవరకొండలో మంత్రి కేటీఆర్ రోడ్‌షో

దేవరకొండ, నవంబర్ 22 : ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గురువారం దేవరకొండకు రానున్నారు. బీఆర్ఎస్ దేవరకొండ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు మద్దతుగా రోడ్‌షోలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు బస్టాండ్ నుంచి మీనాక్షి చౌరస్తా వరకు రోడ్ షో ఉంటుందని, నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కోరారు.



నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

ఉత్తుత్తి మాటలకు, ప్రగల్బాలకు, లేని ఆడంబరాలకు మారుపేరైన నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి బొక్కబోర్లా పడ్డారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు దీటుగా అంటూ నల్లగొండలో బుధవారం కాంగ్రెస్ ప్రజా భరోసా సభను నిర్వహించి నవ్వులపాలయ్యారు. ముఖ్యనేతలు వచ్చే సమయానికి సభా ప్రాంగణం వెలవెలబోతూ కనిపించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానిస్తే.. ఆయనకు సభలో సగం వరకు ఖాళీ కుర్చీలే స్వాగతం పలికాయి. ఆయన ప్రసంగం ముగిసే సమయానికి ఐదారు వేల మంది కూడా సభలో లేకపోవడం గమనార్హం. చివర్లో ప్రసంగించాలనుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రసంగానికి ముఖం చాటేయాల్సి వచ్చింది. ఇక ఖర్గే ప్రసంగం ఏ మాత్రం ఆకట్టుకోకపోగా ఖాళీ కుర్చీలతోనే సభ కొనసాగింది. అసలు ఎందుకు ఈ సభ నిర్వహించినట్లు? నవ్వినోడి ముందు ఎందుకు బొక్కబోర్లా పడ్డట్లు? అని కాంగ్రెస్ శ్రేణులు అంతర్మథనంలో పడిపోయాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగం సమయంలో ఉన్న జనానికి తమ అధ్యక్షుడు ఖర్గే ప్రసంగ సమయంలో ఉన్న జనానికి అస్మాన్ ఫరాక్ అని కాంగ్రెస్ నేతలు చెబుతుండడం చర్చనీయాంశంగా మారింది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)*

ఖాళీ కుర్చీలతోనే కొనసాగిన ఖర్గే ప్రసంగం

జనం లేక ప్రసంగానికి ముఖం చాటేసిన కోమటిరెడ్డి

బీఆర్ఎస్ సభకు దీటుగా అంటూ నవ్వులపాలు

సీఎం కేసీఆర్ మీటింగ్‌కు.. ఖర్గే మీటింగ్‌కు పొంతన లేదు

కోమటిరెడ్డి ప్రగల్బాలతో నైరాశ్యంలో కాంగ్రెస్ శ్రేణులు

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బొక్కబోర్లా..

## తుస్సుమన్న మల్లికార్జున ఖర్గే మీటింగ్

10 లో..

## సకల జనుల సంక్షేమానికి కేసీఆర్ భరోసా

ప్రతి ఒక్కరూ మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను

పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయండి

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, పక్కన అమరేందర్‌రెడ్డి

2 లో..